# పేదలకు భరోసా బీఆర్‌ఎస్

## పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి



కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, నవంబర్ 9 : పేదలకు భరోసా బీఆర్‌ఎస్ అని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి తెలిపారు. గురువారం పరిగి మండలం ఇబ్రహీంపూర్, ఇబ్రహీంపూర్‌తండా, మల్కాయ్‌పేట్‌తాండ, రూప్‌ఖాన్‌పేట్, రంగంపల్లి, షోండేపూర్, సుల్తాన్‌పూర్ తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో సీఎం కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం పేదల అభివృద్ధే ధ్యేయంగా పని చేసిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రూపాయి లంచం ఇవ్వకుండానే సంక్షేమ పథకాలు పేదలకు అత్యంత పారదర్శక విధానంలో అందాయన్నారు. పుట్టిన శిశువు మొదలుకొని, చనిపోయే వరకు అన్ని రకా లుగా పేదలకు ఉపయోగపడే విధంగా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు. అనేక కొత్త పథకాలకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, పథకాలన్నీ సజావుగా కొనసాగాలంటే తిరిగి బీఆర్‌ఎస్ ప్రభుత్వమే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంటు కష్టాలు తప్పవన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నచోట ఎక్కడా కరెంటు ఐదు గంటలు మించి సరఫరా చేయ డం లేదని ఆయన విమర్శించారు. పక్కనే గల కర్ణాటకలో ఐదు గంటలు కరెంటు ఇస్తున్నామని ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పరిగిలోనే చెప్పారని గుర్తు చేశారు. ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ఎన్నిక లపుడు హామీలు ఇవ్వడం, తర్వాత వాటిని అమలు చేయకపోవడం కాంగ్రెస్ నైజమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరణం అరవిందరావు, జడ్పీటీసీ హరిప్రియ, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల శ్యాంసుందర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మేడిద రాజేందర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, జడ్పీ మాజీ కో–ఆప్షన్ సభ్యుడు మీర్ మహమూద్‌అలీ, సీనియర్ నాయకులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్‌వర్ధన్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా రూప్‌ఖాన్‌పేట్‌లో నిర్వహించిన భారీ ర్యాలీ

# జోరుగా బీఆర్‌ఎస్ ప్రచారం



కులకచర్లలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల అనీల్‌రెడ్డి , బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సేరి రాంరెడ్డి

కులకచర్ల, నవంబర్ 9 : కులకచర్ల మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ రాష్ట్రనాయకుడు కొప్పుల అనీల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సేరి రాంరెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు పీరంపల్లి రాజు, ఏఎంసీ చైర్మన్ హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ మాలె కృష్ణయ్యగౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే కుస్మసముద్రం గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు రాజప్ప, ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. రాంరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో సర్పంచ్ సత్తయ్య, ఉపసర్పంచ్ దామోదర్‌రెడ్డి, గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**గండీడ్:** పరిగిలో కొప్పుల మహేశ్‌రెడ్డిని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని ఎంపీపీ మాధవి కోరారు. గురువారం మండల పరిధిలోని రుసుంపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్‌ఎస్ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకుని కారు గుర్తుకు ఓటెయ్యాలని అన్నారు. అలాగే మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, బీఆర్‌ఎస్ గ్రామ కమిటీలు, యువకుల ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం సాగించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచు హన్మంతు, నాయకులు వెన్నాచేడ్ రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సింహులు, తమ్మలి మల్లికార్జున్, చెన్నాయిపల్లి వెంకటయ్య, రమేశ్‌రెడ్డి, మాజీ సర్పంచు రాములు, కృష్ణయ్య, వెంకటయ్య, వడ్ల శ్రీనివాస్, బాల్‌రాజ్, గోవిందు, కామి వెంకట్‌రాములు, రాములు, మల్లేశ్, ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు భారీగా తరలిన జనం




బొంరాస్‌పేట: చౌదర్‌పల్లి నుంచి రోడ్‌షోకు వెళ్తున్న మహిళలు

బొంరాస్‌పేట, నవంబర్ 9 : ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా గురువారం కొడంగల్ పట్టణంలో నిర్వహించిన మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు బొంరాస్‌పేట, దుద్యాల మండలాల నుంచి గులాబీ శ్రేణులు, ప్రజలు, యువత, మహిళలు భారీగా తరలి వెళ్లారు. గ్రామాలు, తండాల నుంచి ఆటోలు, ట్రాక్టర్లు, బైకుల్లో గులాబీ జెండాలు చేత పట్టుకుని రోడ్‌షోకు తరలివెళ్లారు. దారి పొడవునా జై కేసీఆర్, జై కేటీఆర్, పట్నం నరేందర్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి, కారు గుర్తుకే మన ఓటు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసుకుంటూ వెళ్లారు. రోడ్‌షోకు జనం పెద్ద సంఖ్యలో రావడం పట్ల బీఆర్‌ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తాము ఊహించిన దానికంటే ప్రజలు ఎక్కువగా హాజరయ్యారని, బీఆర్‌ఎస్ ప్రభుత్వం పట్ల ప్రజలకు ఏమాత్రం ఆదరణ తగ్గలేదని, రోడ్‌షోకు వచ్చిన స్పందన బీఆర్‌ఎస్ విజయానికి సంకేతమని బొంరాస్‌పేట, దుద్యాల మండలాల బీఆర్‌ఎస్ అధ్యక్షులు కోట్ల యాదగిరి, చాంద్‌పాషా అన్నారు.

**కోస్గి:** కోస్గి మున్సిపల్, కోస్గి మండంలం, గుండుమాల్ మండలం నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, అభిమానులు కొడంగల్‌కు తరలి వెళ్లారు. యువకులు బైక్ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. కోస్గి శివాజీ చౌరస్తాలో పటాకులు పేల్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మ్యకల రాజేశ్, ప్రతాప్ రెడ్డి, రామకృష్ణ, మ్యాకల శిరీష, హరికుమార్, మాస్టర్ శ్రీను, బాలేశ్, జనార్దన్ రెడ్డి, వర ప్రసాద్, బందెప్ప, మధుకర్‌రావు, ప్రకాష్ రెడ్డి, ఓంప్రకాష్, వేణుగోపాల్, వెంకట్ నర్సింహులు, డీకే రాములు పాల్గొన్నారు.



బొంరాస్‌పేట నుంచి కొడంగల్‌కు వెళ్తున్న యువకులు



కోస్గి: ర్యాలీగా కొడంగల్‌కు వెళ్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# 'కారు'ను గుర్తుంచుకోండి..



దోమ, నవంబర్ 9: మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి సతీమణి ప్రతిమారెడ్డి గురువారం ప్రచారం నిర్వహించారు. గడప గడపకూ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ దొడ్ల అంజిలయ్య, వార్డు సభ్యులు, నాయకులు గుణవర్ధన్, రమేశ్ నాయక్, మంతటి రాజు, అనంతరెడ్డి, నారాయణ, మొగులయ్య, ఉద్యమ నాయకుడు నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను వీడీ బీఆర్‌ఎస్‌లోకి..



గండీడ్, నవంబర్ 9: మండల పరిధిలోని ఆశిరెడ్డిపల్లిలో గురువారం జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ వారికి గులాబీ కండవాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చెవుల బాలప్ప, చెవుల సత్తయ్య, మొగులయ్య, శ్రీనివాస్, ఆనంద్, లక్ష్మయ్య, లాలుతో పాటు మరో పది మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు గోపాల్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యానాయక్, సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డి, రాజ్ కుమార్‌రెడ్డి. వెంకటయ్య, చంద్రయ్య, హన్మంతు పాల్గొన్నారు.

# పరిగిలో 13 మంది నామినేషన్లు దాఖలు

పరిగి, నవంబర్ 9: పరిగి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గురువారం 13మంది అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిగా తమ్మన్నగారి రాంమోహన్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా మారుతీ కిరణ్ బూనేటి, మొల్గరి మల్లీశ్వరి (స్వతంత్ర), కుమ్మరిపల్లి లాలయ్య(స్వతంత్ర), బేగరి భాస్కర్(తెలంగాణ రిపబ్లికన్ పార్టీ), ఎం.డి.సలీం(బసీవై పార్టీ), దూదేకుల గౌస్‌పాష (స్వతంత్ర), ఎన్కెపల్లి ఆనందం(బీఎస్పీ), బూనేటి అర్చన(బీజేపీ), తమ్మన్నగారి ఉమాదేవి, బోయిని రాఘవేందర్ (స్వతంత్ర), చింతలగారి వెంకట స్వామి(బ్లూ ఇండియా పార్టీ), ముకుంద నాగేశ్వర్(స్వతంత్ర) అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

# గొంగుపల్లి గ్రామ సమీపంలో చిరుత సంచారం

పూడూరు, నవంబర్ 9: మండల పరిధిలోని గొంగుపల్లి గ్రామ సమీపంలో గురువారం చిరుతపులి సంచారం కలకలం రేపింది. గ్రామానికి చెందిన అంజయ్య రోజు మాదిరిగా ఉదయం పొలానికి వెళ్లారు. చిరుత పులి కనిపించడంతో భయాందోళకు గురై గ్రామానికి పరుగులు తీశారు. పొలం వద్ద చిరుత పులి ఉన్నట్లు గ్రామస్తులకు తెలిపారు. దీంతో గ్రామస్తులు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అధికారులు గొంగుపల్లి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అడవి ప్రాంతం చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఎవరుకూడా అడవిలోకి ఒంటరిగా వెళ్లకూడదని అధికారులు సూచించారు. విషయం తెలుసుకున్న చుట్టు పక్కల గ్రామాల ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారు. ఫారెస్ట్ అధికారులు చిరుత పులిని వెంటనే పట్టు కోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# పోక్సో చట్టంపై అవగాహన అవసరం

యాలాల్, నవంబర్ 9: పోక్సో చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తాండూరు జూనియర్ సివిల్ జడ్జ్ శివలీల అన్నారు. గురువారం తాండూరు పట్టణంలోని పీపుల్స్ డిగ్రీ కళాశాలలో మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో జాతీయ సేవా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు డీఎస్పీ శేఖర్ గౌడ్ తాండూ రు రూరల్ సీఐ రాంబాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మఠం చంద్ర శేఖర్, ప్రధాన కార్యదర్శి పాశం రవికుమార్, కళాశాల కార్యదర్శి ఉత్తమ్ చంద్, ప్రిన్సిపాల్ సత్యానంద్, న్యాయవాదులు పాల్గొన్నారు.